**గౌరవనీయ న్యాయమూర్తి శ్రీ.సి.వి.నాగార్జున రెడ్డి**

**మరియు**

**గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ.జి.శ్యామ్ ప్రసాద్**

**సి.యం.ఏ.నెంబర్లు.362 మరియు 363/2016**

ఉమ్మడి తీర్పు:-
(తీర్పు *రాసి వెలువరించిన వారు గౌరవనీయ న్యాయమూర్తి సి.వి. నాగార్జున రెడ్డి)*

షెడ్యూలు తరగతులు మరియు షెడ్యూలు తెగలు (దురాగతాల నివారణ) చట్టం 1989 కి సంబంధించిన కేసులు విచారించే ప్రత్యేక సెషన్స్ కోర్టు జడ్జి, (రంగారెడ్డి జిల్లా, ఎల్బీనగర్, ఏడో అదనపు జిల్లా సెషన్స్ కోర్టు) ఐ.ఏ.నెంబర్లు.3573 మరియు 3574 (ఓ.యస్.నెం.1385/2014 )లో 08-03-2016న వెలువరించిన ఉమ్మడి ఉత్తర్వులను సవాలు చేస్తూ ఈ రెండు సి.యం.ఏ లు దాఖలయ్యాయి.

అప్పీలు దారు తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ మహమ్మద్ అడ్నాన్ కు ప్రాతినిధ్యం వహించిన విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ మహమ్మద్ ఉస్మాన్ షాహిద్ మరియు 11వ ప్రతివాది తరపున విద్యావంతుడైన మిస్టర్ జి.కళ్యాణ చక్రవర్తి తమ తమ వాదనలను వినిపించారు.

మొదటిగా చెప్పాల్సిన విషయం ఏమిటంటే, అప్పీలుదారు తరపున న్యాయవాది

మిస్టర్ మహమ్మద్ ఉస్మాన్ షాహిద్ కేవలం 11వ ప్రతివాది,డెవెలపర్ కు వ్యతిరేకముగా మాత్రమే సి.యం.ఏల తక్షణ పరిష్కారం అవసరమని తన కక్షిదారు నివేదిస్తూన్నట్టుగా మనవి చేస్తూ ఆ మేరకు సి.యం.ఏలో మెమోలు కూడా తన కక్షిదారు దాఖలు చేసిందని పేర్కొన్నాడు.

అప్పీలుదారు ఆస్తుల విభజన మరియు తన వాటా స్వాధీనానికి పైన పేర్కొనబడిన దావా దాఖలు చేసింది.1వ ప్రతివాది తన సోదరి అని, 2వ ప్రతివాది తన సోదరుడని, మరియు 3,4,5 ప్రతివాదులు 2వ ప్రతివాది పిల్లలని ఆమె అంగీకార సూచికంగా తెలిపింది.ఆమె ఇంకా వివరిస్తూ దావా షెడ్యూలు ఆస్తి వాస్తవానికి తనకి మరియు 1వ, 2వ ప్రతివాదులకి తండ్రి అయన లేటు జీడిగింజల దానయ్యదని, అప్పీలుదారునికి తెలియకుండా,2వ ప్రతివాది ఆస్తిని 6వ ప్రతివాదికి అమ్మేశాదని, 6వ ప్రతివాది కొంత ఇతరమైన ఆస్తితో పాటుగా సదరు ఆస్తిని 7వ మరియు 9వ ప్రతివాదులకు అన్యాక్రాంత మొనరించడని మరియు 7 నుంచి 10 ప్రతివాదులు 11వ ప్రతివాదితో అభివృద్ధి ఒప్పందం కుదుర్చు కున్నారు.పిటిషన్ షెడ్యూలు ఆస్తిలో కొంత భాగాన్ని కాని లేక పూర్తిగా కాని, ప్రత్యక్షంగా కాని లేక వికాసకుడు (డెవలపర్) ద్వారా గాని రూపు రేఖలు మార్చడానికి వీలు లేకుండా 7 నుంచి 11 ప్రతివాదులను నిరోధిస్తూ మధ్యంతర ఇంజంక్షన్ ఉత్తర్వులను అభ్యర్థిస్తూ ఆమె ఐ.ఏ.నెంబరు.3174/2014 దాఖలు చేసింది. పిటిషన్ షెడ్యూలు ఆస్తిలో

కొంత భాగాన్ని కాని, పూర్తిగా కాని,రిజిస్టరు చేసినా లేక రిజిస్టరు కాని పత్రాల ద్వారా గాని అన్య వ్యక్తులకు ( థర్డ్ పార్టీస్) 7 నుంచి 11 ప్రతివాదులు అన్యాక్రాంతము చేయకుండా నిరోధిస్తూ ఇంజంక్షన్ ఉత్తర్వులు వెలువరించాల్సిందిగా అభ్యర్ధిస్తూ ఆమె ఐ.ఏ.నెం. 3573/2014 దాఖలు చేసింది.

7 నుంచి 11 ప్రతివాదులు ఈ దరఖాస్తులను వ్యతిరేకించారు.ఇరు వర్గాల వాదనలు, వాళ్లు దాఖలు చేసిన పత్రాలను పరిశీలించిన దిగువ కోర్టు రెండు ఐ.ఏ.లనూ కొట్టివేస్తూ ఉత్తర్వులు వెలువరించింది.

సి.యం.ఏలు కేవలం 11వ ప్రతివాది నిర్వహణకు అనుగుణముగా (క్యా, ల్యాటిన్) అవసరమని అప్పీలుదారు నివేధించిన స్వల్ప కారణంగా అప్పీళ్లని మెరిట్స్ ఆధారంగా నిర్ణయించే అవసరం లేదనిపించిది.11వ ప్రతివాది తరపున విద్యావంతుడైన న్యాయవాది మిస్టర్ జి.కళ్యాణ్ చక్రవర్తి వాదనలను వినిపిస్తూ తన కక్షిదారు కేవలం డెవలపర్ మాత్రమేనని, అతను 7 నుంచి 10 ప్రతివాదులతో అభివృద్ధి ఒప్పందంలో చేరేదని, ఆ ఒప్పందంలో భాగంగా తన కక్షిదారు తను నిర్మించిన నిర్మాణాలలో 49 శాతం నిర్మాణాలకు హక్కు కలిగివున్నాడని, మిగిలిన 51 శాతం 7 నుంచి 10 ప్రతివాదుల భాగమని నివేదించాడు.న్యాయవాది ఇంకా వాదనలను వినిపిస్తూ 11వ ప్రతివాది ఆస్తిని అభివృద్ధి చేసినప్పటికీ అది కేవలం 49 శాతం భాగం 7 నుంచి 10 ప్రతివాదుల దగ్గరున్న

శేషాభాగం 51 శాతం ఆస్తిని అప్పీలుదారు తన క్లెయిమ్ కు సంబంధించినదిగా అమలు జరుపుకోవచ్చు. 11వ ప్రతివాది తరపు న్యాయవాది వాదనలను అప్పీలుదారు తరపు న్యాయవాది వివాదము చేయలేదు. ఈ.సి.యం.ఏలు ఒక్క 11వ ప్రతివాదిని మినహాయించి మిగిలిన ప్రతివాదుల పైన తక్షణ పరిష్కారం అవసరం లేదంటూ అప్పీలుదారు ఉపసంహరించుకున్నందు వల్ల మరియు సదరు ప్రతివాది అభివృద్ధి ఆస్తిలో కేవలం 49 శాతం మాత్రమే అమ్ముకునేందుకు హక్కులు కలిగి ఉన్నందు వల్ల ఆస్తులను అతను అభివృద్ధి పర్చడానికి గాని లేక అన్య వ్యక్తులకు (థర్డ్ పార్టీస్) అన్య క్రాంతం చేయడానికి నివారించకపోవడం వల్ల అప్పీలు దారునికి కలగబోయే హాని ఏమి ఉండదు ఎందుకంటే ఆస్తిలో 51 శాతం ఇంకా 11వ ప్రతివాది తాకబడకుండా మిగిలి ఉండడం వల్ల.

పైన పేర్కొన్న కారణాల వలన మరియు పరిశీలనలకు లోబడి సి.యం.ఏ లు కొట్టివేయడమైనది.

సి.యం.ఏ.లు కొట్టివేయబడడంతో, సి.యం.ఏలలో దాఖలు చేసిన సి.యం.ఏ.యం.పి.నెం.723 మరియు 724/2016 నిరుపయోగమైనవిగా పరిగణిస్తూ తీర్పు చేయడమైనది.

సి. వి. నాగార్జున రెడ్డి, న్యాయమూర్తి

జి. శ్యామ్ ప్రసాద్, న్యాయమూర్తి

తేదీ.14-09-2016